



https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 7 | సంచిక 299 | కర్నూలు | సోమవారం, 11 మార్చి 2024

SREECHAKRA TELUGU DAILY

పేజీలు 08 | వెల రూ. 5.00


Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad


# నారా భువనేశ్వరి 'నిజం గెలవాలి' యాత్రకు ఒక వారం విరామం

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు స్కిల్ కేసులో అరెస్టయిన అనంతరం మరణించిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలను నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర పేరిట కలుస్తున్నారు. ఇప్పటికి వరకు 149 బాధిత కుటుంబాలను పరామర్శించి రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేశారు. 66 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6,092 కిలోమీటర్ల మేర భువనేశ్వరి పర్యటన సాగింది. అయితే, నిర్విరామంగా సాగుతున్న నిజం గెలవాలి కార్యక్రమానికి భువనేశ్వరి వారం విరామం ఇచ్చారు. హెరిటేజ్ ఫుడ్స్ ఎండీగా ఈ వారంలో జరిగే బోర్డు మీటింగ్స్ కు ఆమె హాజరు కావాల్సి ఉంది. నిజం గెలవాలి కార్యక్రమం కారణంగా ఆమె పూర్తి సమయం పర్యటనలకే కేటాయిస్తున్నారు. జిల్లాకు వెళ్లిన ప్రతిసారీ 4 నుంచి 5 రోజులు అక్కడే ఉండాల్సి వస్తోంది. దీంతో హెరిటేజ్ ఎండీగా నిర్వర్తించాల్సిన పనులకు నారా భువనేశ్వరి సమయం కేటాయించాల్సి ఉంది. ఈ కారణంగా ఒక వారం పాటు విరామం ఇచ్చి ఆ పనులు చూసుకోనున్నట్టు భువనేశ్వరి తెలిపారు. వీటితో పాటు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కార్యకలాపాలను సైతం సమీక్షించుకునేందుకు ఆమె సమయం వెచ్చించనున్నారు. మళ్లీ వచ్చేవారం నుంచి భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమం యధావిధిగా సాగనుంది.




# పాలకుల తీరుపై చైతన్యం కావాలి !



ఒక్కసారి అధికారం చేపడితే మరోమారు దానిని కాపాడుకుని ఓట్లు పొందదమెలా అన్న సూత్రం..అన్నీ రాజకీయ పార్టీలు అవలంబిస్తున్నాయి. ఇందుకు బిజెపి భిన్నంగా ఏమీ లేదు. ప్రాంతీయ పార్టీల తీరులోనే బిజెపి కూడా ఆలోచిస్తోంది. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి మరోమారు కేంద్రంలో పగ్గాలు దక్కించుకోవాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తోంది. ఎన్‌డిఎలో కొత్త మిత్రులను చేర్చుకోవాలని ఉబలాట పడుతోంది. అలాగే పదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ ఇండియా కూటమితో గద్దెనెక్కాలని చూస్తోంది సిద్ధాంతపరమైన విభేదాలు ఉన్నా ..కలసివచ్చే ప్రాంతీయ పార్టీలను కలుపుకుని ముందుకు సాగుతోంది. కూటమిలోని ప్రాంతీయ పార్టీల డిమాండ్లకు తలొగ్గి పనిచేస్తోంది. ఇకపోతే గత ఐదేళ్లుగా ఎపిలో చేతికి ఎముకే లేదన్న చందంగా ఖజానాను ఊడ్చిపెట్టిన జగన్ ఇప్పుడు మరోమారు అధికారం కోసం ఎత్తులు పైఎత్తులు వేస్తున్నారు. నిజానికి రాష్ట్రం అభివృద్ధి జరిగివుంటే ప్రజలు అడక్కుండానే ఓట్లేస్తారు. కేవలం డబ్బులు పంచడమే పాలన అన్న చందంగా జగన్ పాలన సాగింది. దీంతో ఎపి కూడా అప్పులకుప్పగా మారింది. తెలంగాణలె నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ ఊదరగొట్టి ప్రజలను వంచించిన కెసిఆర్‌ను, ఆయన పార్టీని ప్రజలు మొన్నటి ఎన్నికల్లో దించేసారు. ఇప్పుడు ఎంపి ఎన్నికల్లో నాలుగైదు సీట్లు సంపాదిస్తే తప్ప ప్రజలు ఆదరించరు. నాయకులు కలసి ఉండరు. అందుకే కెసిఆర్ ఊతకర్ర పట్టుకుని అడుగులు వేస్తున్నారు. రాజకీయ నాయకుల సరికొత్త రాజకీయాల కారణంగా ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. రాజకీయనేతలు..వారి సమస్యలు ప్రధాన ఎజెండాగా మారుతున్నాయి. రాజకీయాల్లో కక్షసాధింపు వ్యవహారాలు మిన్నంటాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అయినా.. ప్రాంతీయ పార్టీల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో అయినా కక్షసాధింపు రాజకీయాలు సాగుతున్నాయి. తమ ఆలోచనలకు అనుగుణంగా సాగడం..ప్రజల గురించి పట్టించుకోక పోవడం.. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టి వేధించడం పరిపాటిగా మారింది. ఎపిలో అయితే దాడులు, కేసులు, హత్యలు నిత్యకృత్యంగా మారాయి. తాజాగా వివేకానంద కేసులతో అప్రూవర్‌గా ఉన్న దస్తగిరి తండ్రిపై దాడి జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. నేతల్లో నిజాయితీ లోపించిందన్నది నూటికినూరుపాళ్లు నిజం. నిజానికి అవినీతి కావచ్చు, అక్రమాలు కావచ్చు... అందరినీ ఒకే గాటన కట్టే పాలన రావాలి. రాజకీయ లబ్ది కోసం చేసే ప్రయత్నాలను ప్రజలు ఎప్పుడూ హర్షించరని గుర్తించాలి. బెయిల్‌పై ఉన్న జగన్ సిఎం గద్దెనెక్కినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలి. ఇలా అనేకానేక కేసులను పక్కన పెట్టారు. బ్యాంకులను దోచుకున్న వారు ఎందరో దర్జాగా తిరుగుతున్నారు. అందుకే తమైదన రీతిలో పాలనలో రాటుదేలిన పాలకులు ప్రజా ఉద్యమాలకు పెద్దగా జంకడం లేదు. వాటిని కఠినంగా అణచివేసే విధానాలు బాగా వంటబట్టించుకున్నారు. తమ విధానాలతో కార్పోరేట్ సంస్థలకు లబ్ది చేకూర్చే లక్ష్యంతో పాలనా వ్యవహారాలను నడుపుతున్నారు. రాష్ట్రాల్లో కాంట్రాక్టర్లకు కొమ్ము కాస్తున్నారు. వారికి పనులు అప్పగించడం..అందులో లాభాలు పొందడం అలవాటు చేసుకున్నారు. కాళేశ్వరం అవినీతిలో ఇదే జరిగింది. కార్పోరేట్ సంస్థలు విదులుస్తున్న డబ్బులతో అధికారంలోకి రావడ.. వారి కోసం ప్రభుత్వ పరంగా చేయాల్సని పనులు చక్కబెట్టడం రివాజు గా మారింది. ప్రాంతీయ పార్టీలైనా, దేశభక్తిని నరనరాన జీర్ణించుకున్నానని బీరాలు పలికే బిజెపి అయినా.. కార్పోరేట్లకు దాసోహం అంటోంది. ఎన్నికలకు ముందు ప్రజలను మచ్చిక చేసుకోవడం.. డబ్బులు పంచడం...అధికారంలోకి వచ్చాక ప్రజలను నట్టేట ముంచే పనులు చేయడం దేశంలో అలవాటుగా మారింది. దీనికి ఘనమైన ప్రజాస్వామ్య ముసుగు వేస్తున్నారు. అమరావతి రాజధానిని కొనసాగించాలని రైతులు ఉద్యమిస్తున్నా సిఎం జగన్ పట్టించుకోవడం లేదు. ఉద్యోగాలు భర్తీ చేయండనో లేదా ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలని తెలంగాణలో చేస్తున్న ఆందోళనలను గులాబీ బాస్ కెసిఆర్ ఖాతరు చేయలేదు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో అయినా ఏ ప్రభుత్వం ఉన్నా.. ప్రజాందోళనలను పట్టించుకోక పోవడం అన్నది ఓ విధానంగా మారింది. తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా..తమకు అనుకూల మైన విధానాలను అవలంబిస్తూ ప్రజా సంక్షేమం అన్న ముసుగు కప్పి అధికారం చెలాయిస్తున్నారు. ప్రాంతీయ పార్టీలు అయినా,జాతీయ పార్టీలు అయినా, కమ్యూనిస్టులు అయినా భారతగడ్డపై ప్రజల కోసం పాటుపడే పార్టీలులేవని తేలిపోయింది. మనపాలకులు బ్రిటిషర్ల కన్నా దారుణమైన అణచివేత విధానాలను అలవర్చుకున్నారు. వారి కన్నా కొంచెం కనికరముండేదేమో.. అభివృద్ధి పట్ల వారికున్న చిత్తశుద్ధి నేటి పాలకులకు లేకపోవడం విచారకరం. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయాలన్న కేంద్రప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గట్టిగా పోరాడాలనే సంకల్పం వైసీపీ ప్రభుత్వానికి ఏ కోశాన కూడా లేదు. విశాఖ రైల్వేజోన్ గాలికి పోయింది. ప్రత్యేక హోదా ఊసే లేదు. అయినా ప్రజలకు ఆ స్పృహ కూడా లేదు. ఉన్నా పోరాడే శక్తి లేదు. పోరాడినా పోయేవి ప్రాణాలే తప్ప మరోటి కాదని పాలకులు తేల్చేశారు. ఆందోళనలను పట్టించుకోవడం లేదు. అందుకు అమరావతి, రైతు ఉద్యమం నిదర్శనంగా చూడాలి. ప్రజాందోళనలను పట్టించుకోక పోవడం అన్నది తెలంగాణలో కెసిఆర్ రాకతో మొదలయ్యిందనే చెప్పాలి. ప్రజాందోళనలు పట్టించుకోకపోవడం, ఖాతరు చేయకపోవడం అన్నది అలవాటుగా చేసుకున్నారు. ఎన్నికలప్పుడు ప్రజలు గొర్రెల్లాగా ఓట్లు వేస్తారని కూడా ప్రగాఢమైన నమ్మకం తో ఉన్నారు. ప్రజల ఆందోళనలతో ప్రభుత్వాలను నిలదీ యడం సాధ్యం కాదని కూడా ప్రజలు గుర్తించా లి. ఓటు వేసే సమయంలో పడ్డ కక్కుర్తి కారణంగా ప్రజలు మోసపోతున్నామని గుర్తించినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది. నిజాయితీ కలిగిన నేతలను గుర్తించాలి. అందుకు ఓటర్లు ముందుగా చైతన్యం కావాలి.

# తిరుమలలో మూడేళ్ల చిన్నారి కిడ్నాప్



ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలలో మూడేళ్ల చిన్నారి కిడ్నాప్ కు గురైన సంఘటన కలకలం రేపుతోంది. తెలంగాణలోని గద్వాల్ జిల్లాకు చెందిన అభినయ్ అనే మూడేళ్ల చిన్నారిని ఓ మహిళ అపహరించినట్టు సీసీటీవీ ఫుటేజి ద్వారా వెల్లడైంది. మొక్కులు తీర్చుకునేందుకు బాలుడు అభినయ్ కుటుంబం తిరుమల రాగా, యాత్రికుల సముదాయం-2 వద్ద అభినయ్ కిడ్నాప్ నకు గురైనట్టు గుర్తించారు. దాంతో తీవ్ర ఆందోళనకు గురైన బాలుడి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు అందుబాటులో ఉన్న సీసీటీవీ ఫుటేజి ద్వారా దర్యాప్తు ప్రారంభించారు. అభినయ్ ని ఎత్తుకెళ్లింది ఓ మహిళ అని సీసీటీవీ ఫుటేజిలో తేలడంతో, ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.

# ఇండియా కూటమిలో వయనాడ్ చిచ్చు

**సిపిఐకి ఎలా సర్ది చెబుతారన్నదే ప్రశ్న**

**న్యూఢిల్లీ, మార్చి9(శ్రీచక్ర) :**

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష ఇండియా కూటమిలో కొత్త వివాదం మొదలైంది. కేరళ వాయనాడ్ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎంపీ రాహుల్ గాంధీ మళ్లీ బరిలో ఉంటారని కాంగ్రెస్ తొలి జాబితా విడుదల చేసింది. దీంతో పొత్తు ధర్మాన్ని విస్మరించారన్న ప్రచారం మొదలయ్యింది. వాయనాడ్ నుంచి ఈసారి బరిలో ఉంటామని ఇప్పటికే సీపీఐ ప్రకటించడంతో మిత్రపక్షాల మధ్య పోరు తప్పేలా లేదు. సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా భార్య అనీ రాజా ఇక్కడ పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఆమెకు ఎలా సర్ది చెబుతారన్నది కూడా ఇప్పుడు ముఖ్యం. సిపిఐ ఈ విషయంలో ఎలాంటి ప్రకటన చేస్తుందన్నది కూడా ముఖ్యం కానుంది. అయితే కాంగ్రెస్ తొలిజాబితా కూడా విడుదల కావడంతో సీపీఐ పోటీ నుంచి విరమించుకుంటుందా లేక బరిలో కొనసాగుతామని ప్రకటిస్తుందా అనేది తేలాల్సి ఉంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో అమేథీ, వాయనాడ్ నియోజకవర్గాల నుంచి రాహుల్ పోటీ చేశారు. నాటి ఎన్నికల్లో అమేథీలో రాహుల్‌ను బీజేపీ అభ్యర్థి స్మృతీఇరానీ ఓడించారు. అదే సమయంలో వయనాడ్‌లో భారీ మెజార్టీతో గెలుపొందారు. నాటి నుంచి నియోజకవర్గంపై పూర్తిగా దృష్టి సారించి భారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. భావి ప్రధానిగా ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ ఈ విషయంలో వెనక్కి తగ్గరాదని చూస్తోంది. కేరళలో కూడా ఇదే ప్రచారం అవుతోంది. రాహుల్ గెలిస్తే ఇక ప్రధాని అవుతారని మాట్లాడుతున్నారు. అయితే ప్రధాని మోదీపై వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో వాయనాడ్ ఎంపీగా అనర్హత వేటు పడటం ఆ వెంటనే పునరుద్దరణ జరడగం చకచకాజరిగిపోయాయి. పరువు నష్టం కేసులో దోషిగా నిలబడి వాయనాడ్ కోల్పోయే పరిస్థితి ఏర్పడినా కోర్టు తీర్పుతో రాహుల్‌కు రిలీఫ్ దక్కింది. దీంతో మరోమారు వాయనాడ్‌లో ఆయనకు అనుకూల పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో వ్యూహంలా ఇండియా కూటమిలోని పక్షాలు పరస్పరం ఢీ కొంటున్నాయి. ఢిల్లీలో పొత్తు ఉన్నా ఆమ్ ఆద్మీ పార్టీ-కాంగ్రెస్ పంజాబ్‌లో పరస్పరం తలపడుతున్నాయి. ఇప్పుడు కేరళలో కూడా ఇండియా కూటమిలోని పక్షాలు అన్ని నియోజకవర్గాల్లో పరస్పరం తలపడతాయా లేక వయనాడ్ స్థానానికి మాత్రమే పరిమితమౌతాయా అనే విషయంలో ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశముంది.

# ఉలిందకొండ గ్రామంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ





**కల్లూరు, మార్చి 10 (శ్రీచక్ర) :**

పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో ఉమ్మడి దేశం పార్టీ మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి భారీ ఎత్తున ర్యాలీ కార్యక్రమం మరియు జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జెండాను ఆవిష్కరించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి గౌరు చరిత రెడ్డి మరియు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చింత సురేష్. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సుబ్బయ్య, టీడీపీ గ్రామ నాయకులు ఇవి రమణ,కరీం,దస్తగిరి,రంగ స్వామి రెడ్డి, ఇద్దం శ్రీకాంత్,జనసేన గ్రామ నాయకులు రాజు,రాకేష్ కుమార్, శ్రీమన్,కురువ రాజు,నరసింహ, కిట్టయ్య,వర ప్రసాద్,సుధాకర్, తడకనపల్లే సలాం,షబ్బీర్,తదితరులు పాల్గొన్నారు.

# మసీదులను రాజకీయ వేదికలుగా మార్చొద్దు

- టిడిపి అభ్యర్థి టి.జి భరత్
- తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ నాయకులు



**కర్నూలు, మార్చి 10(శ్రీచక్ర) :**

కర్నూల్లోని రాజకీయ నాయకులు మసీదులను రాజకీయ వేదికలుగా చేసుకునేందుకు ప్రయత్నిస్తారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. ఆదివారం నగరంలోని మౌర్య ఇన్ లో టి.జి భరత్ సమక్షంలో నగరంలోని 5వ వార్డుకు చెందిన వైసీపీ నేత బేగ్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీలో కీలక వ్యక్తిగా ఉంటున్న ఈయన తన అనుచరులతో కలిసి టిడిపిలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. బేగ్ రాకతో ఆ ప్రాంతంలో టిడిపి మరింత బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా టి.జి భరత్ చెప్పారు. తెలుగుదేశం పార్టీ గెలుపుతో యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. పార్టీలో చేరిన వారంతా రానున్న 40 రోజులు కష్టపడాలని సూచించారు. కర్నూల్లో తాను గెలిచి ఫ్యాక్టరీలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఇక రంజాన్ మాసాన్ని ముస్లింలు సంతోషంగా జరుపుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు. ఇదే సమయంలో పలువురు స్వార్థపరులు మసీదుల్లో రాజకీయాలు చేసే అవకాశం ఉందన్నారు. తమపై నిజాయితీగా గెలవలేని నాయకులు... ముస్లిం పెద్దలు, యువత, మహిళలకు మాయమాటలు చెప్పి ఓట్లు కొల్లగొట్టాలని చూస్తారన్నారు. పవిత్రమైన మసీదులను రాజకీయ వేదికలుగా చేయకూడదన్నారు. ఈ విషయంపై ప్రతి ముస్లిం అప్రమత్తంగా ఉండాలని భరత్ సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన కర్నూలు ఇంఛార్జీ అర్షద్, టిడిపి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 12 నుండి 18 వరకు శ్రీ గోదా రంగనాథ స్వామి వారి దేవస్థానం ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు

- 13న శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి గోకులానికి రాక



**కర్నూలు, మార్చి 10(శ్రీచక్ర):**

కర్నూలు నగరం శ్రీ గోదాగోకులం నందు వెలసినటువంటి శ్రీ గోదా రంగనాథ స్వామి వారి దేవస్థానం ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 12 నుండి 18 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు అష్టాక్షరీ పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీ, శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అష్టాక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామి, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు తెలిపారు. ఆదివారం ఉదయం గోదాగోకులం ప్రవచన మండపంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 12న స్వస్తివాచనం, విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, అంకురార్పణం, ద్వజాధివాసంతో మొదలై, 13వ తేదీ ఉదయం శేషవాహన సేవ, సాయంత్రం కల్పవృక్ష వాహన సేవ, 14వ తేదీ ఉదయం సూర్యప్రభ వాహన సేవ, సాయంత్రం చంద్రప్రభ వాహన సేవ, 15వ తేదీ ఉదయం హనుమద్వాహన సేవ, సాయంత్రం గరుడవాహన సేవ, 16వ తేదీ ఉదయం గజవాహన సేవ, సాయంత్రం హంస వాహన సేవ, 17వ తేదీ ఉదయం సింహ వాహన సేవ, సాయంత్రం అశ్వవాహన సేవలతో పాటు విశేష కార్యక్రమాలలో భాగంగా 15వ తేదీ ఉదయం 10-00 గంటలకు కళ్యాణోత్సవం, 17వ తేదీ రాత్రి 7-30 గంటలకు దైవ ప్రసాదంగా 1008 మంది దంపతులకు తాంబూల ప్రధాన ఉత్సవ వేడుక, ప్రతి రోజు ఉదయం ప్రాతరారాధన, అర్చన, సేవాకాలం, ధ్వజ కుంభారాధన, హెూమం ,నివేదన, పూర్ణాహుతి , బలిప్రదానం, శాత్తుమొర, తీర్థప్రసాద వినియోగం , శ్రీమద్రామాయణ, భగవద్గీత, విష్ణు సహస్రనామ స్తోత్రం పారాయణం, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 13వ తేదీ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదాగోకులం కమిటీ సభ్యులు పాలాది సుబ్రహ్మణ్యం, పి.బాలసుధాకర్, ఇల్లూరి రామయ్య, భూమా కృష్ణ మోహన్, వేముల రవిప్రకాష్, మాకం శ్రీనివాసులు, ఎస్. హరిప్రకాశ్, యం.రాంభూపాల్ రెడ్డి, ఎస్.యు.మహేశ్వరరెడ్డి, పి.వి.సుబ్రమణ్యం, టి.శ్రీనాథ్, ఇ.పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల భూమిపూజ

- ప్రారంభోత్సవల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి





**కల్లూరు, మార్చి 10 (శ్రీచక్ర):**

పాణ్యం నియోజకవర్గ పరిధిలోని, కల్లూరు మండలం లక్ష్మీపురం నుంచి దొడ్డి పాడు గ్రామం వరకు నూతనంగా నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ మరియు దొడ్డి పాడు గ్రామంలో నిర్మించిన వాటర్ ట్యాంక్ ను ప్రారంభించిన మన ప్రియతమ నాయకులు, పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి. అనంతరం కల్లూరు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన వైఎస్సార్ చేయూత కార్యక్రమంలో పాల్గొని,ప్రసంగించిన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేసారు ఎమ్మెల్యే మరియు మహిళలు.అనంతరం వైఎస్సార్ చేయూత చెక్కును మహిళలకు అందజేశారు ఎమ్మెల్యే. ఈకార్యక్రమాలలో కల్లూరు మండలంలోని మరియు దొడ్డిపాడు, లక్ష్మీపురం గ్రామాలలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీజీ భరత్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరికలు



**కర్నూలు, మార్చి 10(శ్రీచక్ర):**

కర్నూలు నగరంలోని జొహరాపురం ఇందిరమ్మ కాలనీ, పాలకొట్టాలు, గరీబ్ నగర్, అశోక్ నగర్, బాబూజీ నగర్ ప్రాంతాలకు చెందిన పలువురు యువకులు, మహిళలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం మౌర్య ఇన్‌లో టిడిపి కర్నూలు అసెంబ్లీ ఇంచార్జి టి.జి భరత్ సమక్షంలో వీరు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వస్తే యువతకు 20 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకునే బాధ్యత యువతపై ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ చెప్పి పార్టీకి ఓటు వేసే విధంగా యువత కష్టపడాలని సూచించారు. హెచ్.డి.ఆర్ యూత్ శివ ప్రసాద్, విజయలక్ష్మి ఆధ్వర్యంలో వెంకటాద్రి, కొండారెడ్డి, కళాధర్, రఘుసింగ్, రాము, కిరణ్, రెహమాబి, షబానా, చైతన్య, కళ్యాణ్, ఆదినారాయణ, ఉరుకుందులు పార్టీలో చేరారు.

# సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ జగన్ సీఎం కావాలి



**పెద్దకడబూరు, మార్చి 10 (శ్రీచక్ర) :**

పేదలకు భవిష్యత్తులో సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని వైసీపీ నాయకులు మూకిరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెద్దకడబూరు మండలంలోని పీకలబెట్ట గ్రామంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మూకిరెడ్డి మాట్లాడుతూ 2019 నుండి మహిళలు, రైతులు, విద్యార్థులు మరియు అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని ఇంటింటికి వెళ్లి వివరించారు. ఆరు గ్యారెంటీల పేరుతో టీడీపీ నాయకులు మరోమారు మోసం చేయడానికి మీ ముందుకు వస్తున్నారని మోసపోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గృహసారథులు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

# వైభవంగా యాదగిరప్పస్వామి పల్లకి ఉత్సవాలు





**పెద్దకడబూరు, మార్చి 10 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో వెలసిన శ్రీ యాదగిరప్పస్వామి పల్లకి ఉత్సవం కురువ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఆలయ పూజారి అల్లప్ప స్వామివారి పల్లకి మోస్తూ డ్రమ్స్, మంగళవాయిద్యాలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా పాదయాత్రతో మంత్రాలయం నది ఒడ్డునకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెట్నహళ్ళికి చెందిన యాదగిరప్ప, కల్లుకుంటకు చెందిన పూజారి అల్లప్ప, మసీద్ పురంకు చెందిన వనికేరప్ప స్వామివారి పల్లకి మోస్తూ పాదయాత్రతో అక్కడికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. తిరిగి స్వాముల వారి పల్లకులను ఆయా గ్రామాలకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు దిట్టికాటి భీరప్ప, కురువ సోదరులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే... ఫ్లాగ్ మార్చ్





- ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- జిల్లాలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయుధ బలగాల తో పోలీసుల కవాతు
- జిల్లా ఎస్పీ కృష్ణకాంత్

**కర్నూలు, మార్చి 10(శ్రీచక్ర):**

ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారని కర్నూల్ జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజలలో భరోసా కల్పించేందుకు , ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ రోజు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని ఎమ్మిగనూరు, కర్నూలు, పత్తికొండ సబ్ డివిజన్ లలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయిధ బలగాలైన "సశస్త్ర సీమా బల్" సిబ్బందితో కలిసి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఆర్. కొంతలపాడు, ఉల్చాల గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ కర్నూలు డిఎస్పీ విజయశేఖర్ పర్యవేక్షణలో కర్నూలు తాలుకా సిఐ శ్రీధర్ ఆధ్వర్యంలో కర్నూలు తాలుకా పోలీసుస్టేషన్ పరిధిలోని ఆర్ . కొంతలపాడు గ్రామం, ఉల్చాల గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు.

**ఎమ్మిగనూరు పట్టణంలో ఫ్లాగ్ మార్చ్..**

ఎమ్మిగనూరు డిఎస్పీ సీతరామయ్య పర్యవేక్షణలో ఎమ్మిగనూరు టౌన్ , రూరల్ సిఐలు మధుసుధన్ రావు, మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు టౌన్ పియస్ పరిధిలోని ఎమ్మిగనూరు పట్టణంలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. దేవనకొండ, కుంకనూరు, వెల్మకూర్, కోటకొండ ,కప్పట్రాళ్ల గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్. పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో దేవనకొండ యుపిఎస్ సిఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవనకొండ యుపిఎస్ పరిధిలోని దేవనకొండ, కుంకనూరు, వెల్మకూర్ , కోటకొండ ,కప్పట్రాళ్ల గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు.

# వైభవంగా శ్రీ సిద్ధారూఢస్వామి రథోత్సవం





**పెద్దకడబూరు, మార్చి 10 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ సిద్ధారూఢస్వామి రథోత్సవం ఆదివారం అశేష భక్తవాహిణి నడుమ కన్నుల పండుగగా జరిగింది. ఉదయం స్వామివారికి ఆకుపూజ, కుంకుమార్చన, బిల్వార్చన, పంచామృతాభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ పెద్దలు హనుమంతరెడ్డి, సత్యనారాయణరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బాబురెడి శ్రీ సిద్ధారూఢస్వామి ఆలయం నుండి ఊరేగింపుగా వెళ్లి రథాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరించారు. సాయంత్రం 5 గంటలకు ఆలయం నుండి ఉత్సవమూర్తిని కలసాలతో ఊరేగింపుగా మంగళవాయిద్యాలతో సుందరంగా అలంకరించిన రథం వద్దకు తీసికెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ వీఆర్వో రామలింగారెడ్డి ఇంటి నుండి స్వామివారి పూర్ణకుంభాన్ని మంగళవాయిద్యాలతో, డ్రమ్స్ లతో ప్రధాన రహదారి వెంబడి ఊరేగింపుగా రథం వద్దకు తెచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఉత్సవమూర్తిని రథంపై ప్రతిష్టించారు. అనంతరం అశేష భక్తవాహిణి నడుమ రథోత్సవం రమణీయంగా సాగింది. మహిమాన్వితుడుగా వెలుగొందుతున్న శ్రీ సిద్ధారూఢస్వామి రథోత్సవాన్ని తిలకించేందుకు భారీ సంఖ్యలో భక్తులు హాజరై ఆయన కృపకు పాత్రులయ్యారు.

**స్వామివారికి పలువురు ప్రత్యేక పూజలు..**

శ్రీ సిద్ధారూఢస్వామి రథోత్సవం సందర్భంగా వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, ఎంపీపీ శ్రీవిద్య, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ రఘురామ్, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ నాయకులు మధుసూదన్ రెడ్డి, తిమ్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మండల ప్రజలందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పూజారి ఈరన్న, విజేయేంద్రరెడ్డి, జాము మూకయ్య, బ్రహ్మయ్య ఆచారి, ముక్కరన్న, అర్లప్ప, మొట్రు దస్తగిరి టీడీపీ నాయకులు కోడిగుడ్ల ఏసేపు, మీ సేవ ఆంజనేయులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్

**ప్రొద్దుటూరు, మార్చి 10, (శ్రీచక్ర) :**

పట్టణంలోని శ్రీరాములపేటలో వున్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ కార్యాలయంలో ఆదివారం 5 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం సీఎం సహాయనిధి నుండి మంజూరు చేసిన సుమారు 8 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్సీ శ్రీ ఆర్. రమేష్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రజలకు అయ్యే ఖర్చులను అన్నీ ప్రభుత్వమే భరిస్తోందని, పేద ప్రజల వైద్యానికి పెద్ద పీట వేస్తున్న జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి, పాల్గొన్నారు



# ముగిసిన రాష్ట్ర స్థాయి పురుషుల హ్యాండ్ బాల్ పోటీలు




**కర్నూలు స్పోర్ట్స్, మార్చి 10 (శ్రీచక్ర) :**

కర్నూలులో నిర్వహించిన 52వ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పురుషుల ఛాంపియన్షిప్ ను అనంతపురం జట్టు కైవసం చేసుకుంది. అలాగే రెండవ స్థానంలో పశ్చిమ గోదావరి, మూడో స్థానంలో కర్నూలు జిల్లా జట్లు నిలిచాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ హాజరై విజేతలకు కప్పులు, పతకాలు ప్రతిభాపత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోటీల నిర్వహణ కష్టతరమైనప్పటికీ ఇష్టంతో నిర్వాహకులు చేపట్టి విజయవంతం చేయడం తనకి ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ బాల్ నాయకులు శ్రీనివాసులు, రామాంజనేయులు, లక్ష్మణ్, చంద్రశేఖర రావు, మహబూబ్ బాషా, సువర్ణ, గంగాధర్, కొండపోగు సుంకన్న పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో వైసిపి జెండాను గెలిపించండి

**ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**




**ప్రొద్దుటూరు, మార్చి 10 (శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి పొద్దుటూరు నియోజకవర్గంలో వైసిపి జెండాను గెలిపించాలని ఆయన కోరారు. ఉదయం 7:30 గంటలకు ప్రచారం ప్రారంభమవ్వగా, 23వ వార్డ్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఏ గడప తొక్కిన జగనన్న సంక్షేమ పథకాల లబ్ధితో 23 వ వార్డు ప్రజలు చిరునవ్వుతో స్వాగతం పలికారు. వైసీపీ హయాంలో మంచి చేసి ఉంటేనే ఆదరించమని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. 23వ వార్డులో 30 కోట్లు సంక్షేమం, 2 కోట్ల అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, నాయకులు పాతకోట బల రామిరెడ్డి, వైఎస్ఆర్సిపి 23 వ వార్డు ముఖ్య నాయకులు జమల్, ఏర్రబల్లి ఇస్మాయిల్, వెంకట రమణ, గుల్లబ్బి రాముురెడ్డి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# మీ కుటుంబానికి మేలు చేసిన పార్టీకి ఓటు వేయండి

**- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**

**ప్రొద్దుటూరు, మార్చి 10 (శ్రీచక్ర) :**



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మీ కుటుంబానికి మేలు, సహాయం చేసిన పార్టీకి ఓటు వేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని అమృత నగర్ లో వైసీపీ నాయకులు షేక్ బాబావల్లీ ఆధ్వర్యంలో దాదాపు 300 కుటుంబాలు వైసీపీ లో చేరాయి. వారందరికీ ఎమ్మెల్యే రాచమల్లు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు రానున్నాయని, ప్రజలు వారికి నచ్చిన పార్టీ ని అధికారంలోకి తీసుకువచ్చే అవకాశం వుందన్నారు. వైసీపీ పాలనలో సంక్షేమం, నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి, ప్రతి ఒక్కరూ పొందుతున్న లబ్ధిని చూసి, గత టిడిపి పాలనకు, తమకు గల వ్యత్యాసాన్ని గమనించి ప్రజలు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్, కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, సీనియర్ నాయకులు సురేంద్ర నాథరెడ్డి, పెట్లు సుబ్బయ్య, మార్తల ఓబుళరెడ్డి, లక్ష్మినారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# అన్ని దనాలకెల్లా అన్నదానం ఎంతో గొప్పది

- **అన్న సమారాధనను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం, మార్చి 10 (శ్రీచక్ర) :**

అన్ని దనాలకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని, దైవ కార్యక్రమాల్లో అన్న సమారాధనలు నిర్వహించడం భగవంతుడు మెచ్చే కార్యక్రమమని మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం శ్రీనివాస థియేటర్ సెంటర్ లోని త్రిలోకేశ్వర స్వామి ఆలయంలో 24వ ఆలయ వార్షిక శివరాత్రి వేడుకలు ముగింపులో భాగంగా ఫ్రెండ్ సర్కిల్ అధ్వర్యంలో ఆదివారం అన్న సమారాధన నిర్వహించారు. ముందుగా కృష్ణ బలిజ సేవా సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి, టిడిపి బిసి సాధికారిత కమిటీ డైరెక్టర్ గంటా త్రిమూర్తులు, నాగలక్ష్మి దంపతులచే పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మహా నివేదనను మాజీ ఎమ్మెల్యే అంజిబాబు, టిడిపి రాష్ట్ర నాయకులు మెంటే పార్ధసారధి, ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు ప్రారంభించారు. త్రిమూర్తులు మాట్లాడుతూ అన్న సమారాధన కార్యక్రమాన్ని మా ఇంట శుభ కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని, అన్నిరకాల పిండి వంటలతో భక్తులకు ప్రసాదాన్ని అందిస్తున్నామని అన్నారు. అనంతరం అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో వేండ్ర శ్రీనివాస్, మద్దుల రాము, పంతం సతీష్, మైలబత్తుల ఐజాక్ బాబు, బొమ్మిడి వెంకటేశ్వరరావు, విన్నకోట వినాయక్, తిప్పా బాల ముత్యం, యలమంచిలి శ్రీను, అప్పికొండ గణపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలంటే ఓట్లు పండగ.. పలువురు వృద్ధులు



**భీమవరం, మార్చి 10 (శ్రీచక్ర) :**

ఎన్నికలంటే ఓట్లు పండగగా భావిస్తామని పలువురు వృద్ధులు (70-80 ఏళ్లు) అన్నారు. తాడేరు రోడ్డులోని భీమవరం వృద్ధుల ఆశ్రమంలో శ్రీవిజ్ఞానవేదిక, రెవెన్యూ శాఖ అధ్వర్యంలో ఓటు హక్కుపై సదస్సు ప్రతిజ్ఞ నిర్వహించారు. 80 ఏళ్ల వృద్ధులు దాసరి మాణిక్యం, వెంకటమ్మ, పుసలమ్మ, జగన్నాథం మాట్లాడుతూ ఓటు వేయడంలో నిర్లక్ష్యం తగదని, ఓటు వేయకపోవడం నేరమని అభిప్రాయపడ్డారు. 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు వేయకపోతే ఓటు హక్కు నైతిక విలువలను కోల్పోవడమేనని అన్నారు. ఓటును సద్వినియోగం చేసుకోవడం నైతిక బాధ్యత అని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఓటు హక్కు కోసం కొంత సమయం కేటాయించాకపోవడం దురదృష్టకరమని అన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు ఎన్ లక్ష్మి నారాయణ, ఎస్ కే చాన్ భాషా పాల్గొన్నారు.

# సంఘ సంస్కర్త, ఉత్తమ ఉపాధ్యాయుని సావిత్రిభాయి

- **ఇరువురు ఉపాధ్యాయులను సత్కారించిన జిల్లా సర్వోదయ మండలి**



**భీమవరం, మార్చి 10 (శ్రీచక్ర) :**

మహిళలకు సమాజంలో సముచిత స్థానం రావాలంటే సంపూర్ణ విద్యే అనే నినాదంతో సావిత్రిభాయి పూలే ఉద్యమించారని పిఎస్ఎం గరల్స్ హైస్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు కే శ్రావణి, మల్లువలస భాగ్యలక్ష్మి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, జిల్లా సర్వోదయ మండలి అధ్వర్యంలో సంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా నాగరికత ప్రపంచంలోకి రావాలని, మహిళా శక్తి పరాశక్తి అని అన్నారు. భావితరాలలో అందరూ కూడా ఆనాటి మహనీయులను స్మరించుకోవాలని అన్నారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ సంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలే ఆనాడు స్త్రీ విద్య కోసం ఉద్యమించిన అవమానాలు పాలైయ్యారని, నేడు ఆమె ఆశయాలు మహిళల్లో సంపూర్ణ విద్యతో ముందుంటున్నారని అన్నారు. అనంతరం ఇరువురు ఉపాధ్యాయులు శ్రావణి, భాగ్యలక్ష్మిలను సత్కరించారు. కార్యక్రమంలో కలిగొట్ల గోపాల శర్మ, అరసవల్లి సుబ్రమణ్యం, గంటా సుందర్ కుమార్, పి అమూల్య రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భీమవరంలో సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి

**భీమవరం, మార్చి 10 (శ్రీచక్ర) :**

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే 127వ ,వర్ధంతి సందర్భంగా విజ్ఞాన వేదిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయినులను సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బాలికల ,మహిళల, శూద్రుల హక్కుల కోసం కుల వ్యవస్థ పై పోరాటం చేయడం కాకుండా బాల్యవివాహాలు, సతి సహగమనం లాంటి దురాచారాలను వ్యతిరేకిస్తూ మహిళల విద్య కోసం పోరాటం చేసి ,నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లడానికి ఆనాడు ఆమె చేసిన పోరాట ఫలితమే నేడు భారతావనిలో మహిళలు అనుభవిస్తున్న స్వేచ్ఛ ,స్వాతంత్రం అని నివాళు లర్పించారు. నిర్వాకులు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భర్త జ్యోతిరావు పూలే మరణించినప్పటికీ, ఆయన ఆశయాలకు అనుగుణంగా భర్తలు కోల్పోయిన మహిళలకు ఆశ్రయం కల్పించి, వారికి విద్యను అందించి, ప్రయోజకురాళ్ళను చేసిన ఘనత మొట్టమొదటిగా సావిత్రిబాయి పూలే కే దక్కుతుందని, ఆమె చివరి వరకు ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవలందించి, ఆమె ప్లేగు వ్యాధిన పడి మరణించిందని, ఆమె పేరిట మహిళా ఉపాధ్యాయినులు పి .సుభద్రాదేవి ,అల్లు వనజాక్షి ,అల్లం వాణి లను సత్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి . భవాని సీతల్, నరహరిశెట్టి రూపవాణి, న్యాయవాదులు నీలాతి రమేష్, గంగుల సురేష్, ఏ .భాగ్యశ్రీ ,జి .నీలిమ, వాణి ,ఝాన్సీ ,అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



# మన్యం బంద్ విజయవంతం





**చింతూరు, మార్చి 10 (శ్రీచక్ర) :**

చింతూరు ఏజెన్సీలో ఆదివారం తలపెట్టిన మన్యం బంద్ విజయవంతంగా ముగిసింది.విలీన మండలాలైన చింతూరు,వర రామచంద్రపురం,కూనవరం, ఎటపాక మండలాల్లో మన్యం బంద్ కు సిపిఎం,ఆదివాసి సంఘాలు మద్దతు తెలిపాయి.ఆదివాసీలు పిలుపు మేర విలీన మండలాల్లోని వ్యాపారస్తులు, దుకాణదారులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు.ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని,జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయాలని,దగా డీఎస్సీ వద్దు ఆదివాసి డిఎస్సీ కావాలని, ఆదివాసి పోడుభూమి సాగుదారులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వాలని డిమాండ్స్ తో ఆదివారం ఆదివాసీలు మన్యం బంద్ చేయడం జరిగింది.మన్యం బంద్ లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చింతూరు ఎస్సై శ్రీనివాస్ పర్యవేక్షణలో గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

# గ్రామ సమస్యలపై ఎంపీని నిలదీసిన డిహెచ్‌పిఎస్ నాయకులు సాకా రామకృష్ణ

- **సమస్యలు పరిష్కారం చూపే కార్యాక్రమం చేయాలని మంకుపట్టు**



**పిఠాపురం/యు. కొత్తపల్లి, మార్చి 10 (శ్రీచక్ర) :**

కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గం, యు. కొత్తపల్లి మండల పరిధి గ్రామాల్లో ఏళ్ల తరబడి సమస్యలు పేరుకుపోయి ఉన్న ఆ సమస్యలకు పరిష్కారం చూపించకుండా ఇప్పుడు గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం అంటూ శంకుస్థాపన పనులు చేపట్టడం వీలు కాదని ఆదివారం అధికార పార్టీ గడపగడపకి వైయస్సార్ కార్యాక్రమం కొమరగిరి సర్పంచ్ కండిపల్లి సత్య శ్రీ ఆధ్వర్యంలో చేబట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు గా విచ్చేసిన కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీతా విశ్వనాథ్ నుదళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ సాకారామకృష్ణ కార్యాక్రమాన్ని అడ్డుకున్నారు. ఆనందనగరంలో శంకుస్థాపనచేసిన పనులు రెండు రోజుల్లోప్రారంభిస్తామని ఎంపివంగా గీతా విశ్వనాథ్ అధికారులతో హామీ ఇవ్వడంతో కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈసందర్భంగా నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల హడావుడి లో తమ ఉనికిని కాపాడుకోవడానికి, ఓట్లు దండుకోవడానికి, ప్రజల్లో కి అభివృద్ధి పనులని గ్రామానికి వస్తున్నారని, ఎన్నికలు అయిన తర్వాత ప్రజా సమస్యలు గాలికి వదిలేసి గ్రామాల అభివృద్ధి చేయడం లేదని ఆయన మండిపడ్డారు. నియోజవర్గంలో ఇండ్ల స్థలం పొందని వారి సంఖ్య చాలా ఉందని, ఆ సమస్యల మీద, సంవత్సరం పాటుగా పోరాటం చేస్తున్నానని, మంచినీటి సదుపాయం సరిగా లేదని, పిఠాపురం నుండి గోర్స వెళ్లే రోడ్డు శిథిలావస్థలో చేరుకున్న, పట్టించుకోవట్లేదని, గ్రామంలో కమ్యూనిటీ హాల్, స్మశాన వాటికలకు గ్రాంట్స్ మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సిపి మండల నాయకులు, అంబేద్కర్ యూత్ కమిటీ మెంబర్స్ సతాడ రాజేష్,సాకా సతీష్ , బులిపే రాంబాబు, గెల్లా సుధీర్, సాకా ఏసుబాబు, తదితరులు, పాల్గొన్నారు.

# యాట్ల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు!

**రామచంద్రపురం, మార్చి 10 (శ్రీచక్ర) :**



ద్రాక్షారామంలోభారతీయ సంఘ సంఘసంస్కర్త, దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే వర్ధంతి వేడుకలు నియోజకవర్గం మైనార్టీ బీసీ సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆదివారం సావిత్రీ బాయి పూలే 127 వర్ధంతి సందర్భంగా ద్రాక్షారామం మసీద్ సెంటర్ లో పూలే దంపతులు విగ్రహాలు కు వక్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యాట్ల మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సత్యశోధక్ సమాజ్ స్థాపించి శ్రామిక మహిళా సాధికారిత ఆమెతోనే సాధ్యమైందని. తన భర్త పూలే తో కలిసి 1841జనవరి 1న పూణే లో మొదటి మహిళా పాఠశాల ప్రారంభించారు. ఆమె త్యాగాలను ప్రభుత్వం గుర్తించి ఆమె జయంతి రోజు అనగా జనవరి 3న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని, ఆమెకు భారతరత్న బిరుదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మగాపు అమ్మిరాజు, కానీ ల వీరభద్రరావు, కొత్తపల్లి దుర్గా ప్రసాద్, వేమవరపు రాంబాబు, షావుకారు శివయ్య, సూధంశెట్టి గంగాధర్ , కొండేటి రామకృష్ణ, రాజాన గోవింద్, మెడిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలోకి ముద్రగడ

- **ఈనెల 14వ తేదీన వైసీపీ పార్టీలోకి సీఎం జగన్ సమక్షంలో చేరనున్నట్లు ప్రకటన**

**కిర్లంపూడి, మార్చి 10 (శ్రీచక్ర) :**



కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం వైసీపీ పార్టీలోకి చేరేందుకు ముహూర్తం ఖరారు చేశారు. ఈనెల 14వ తారీఖున జగన్ సమక్షంలో పార్టీలో చేరుతు న్నట్లు ప్రకటిం చారు. ఆదివారం ఉదయం కిర్లంపూడి మండలంలోని ఆయన నివాసంలో ముద్రగడ మీడియా సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ తేదీన తాను, తన కుమారుడు, తన అనుచరులతో తాడేపల్లి వెళ్లి సాయంత్రం 6 గంటల సమయంలో పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. సీఎం జగన్ తరఫున ఎన్నికలలో ప్రచారం నిర్వహిస్తానన్నారు. తాను ఎటువంటి పదవి కాంక్ష కోరుకోవడం లేదన్నారు.కేవలం పార్టీ తరఫున ప్రచారం చేయడానికి మాత్రమే వెళుతున్నాను అన్నారు.. రేపు పార్టీ అధికారంలోకి వస్తే ఏ పదవి ఇచ్చినా స్వీకరిస్తానన్నారు.

# స్థానికులకే రామచంద్రపురం ఉమ్మడి అభ్యర్థి టిక్కెట్ ఇవ్వాలి!

- నాన్ లోకల్ అయితే స్థానికులతో ఇబ్బందులే
- ఆదినుండి పార్టీ జెండా మోసినవారిని సైతం గుర్తించాలి
- కష్టం కాలంలో పార్టీనీ వీడకుండా పార్టీ అబివృద్ధికి పాటుపడ్డాం
- రాష్ట్ర బిసిసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ: సాంబశివరావు

**రామచంద్రపురం, మార్చి 10 (శ్రీచక్ర) :**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రామచంద్రపురం ఉమ్మడి అభ్యర్థిగా టిక్కెట్ నియోజకవర్గానికి చెందిన స్థానిక నాయకులకే కేటాయించాలని లేని పక్షంలో నాన్ లోకల్ వ్యక్తులకు కేటాయిస్తే ఇబ్బందులు ఎదురవ్వడం ఖాయమని రాష్ట్ర బీసీసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెంకే సాంబశివరావు స్పష్టం చేశారు. ఈమేరకు ఆదివారం ద్రాక్షారామంలో గల ప్రతిభ విధ్యాసంస్థల కార్యాలయంలో ఆవిధ్యాసంస్థల అధినేత పెంకే సాంబశివరావు మీడియాకు తెలిపారు. ఈసందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. అయితే రామచంద్రపురం ఉమ్మడి అభ్యర్థి విషయంలో ఇప్పటికీ స్పష్టత రాలేదని,ఇటీవల టిడిపి తరపున టిక్కెట్ తమదంటేతమదేనని సోషల్ మీడియాలో ప్రచారం తో పాటు పలువురు నేతలం సైతం గ్రామాల్లో పర్యటించి చెప్పుకోవడం చర్చనీయాంశంగా మారిందని చెప్పుకొచ్చారు. రామచంద్రపరం నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి విషయంలో అధిష్టానం ఎవరిని నియమించినా మేమంతా వారి విజయానికి కృషిచేయడం జరుగుతుందన్నారు. అయితే అధికార వైసీపీ పార్టీ ఇప్పటికే లోకల్ అభ్యర్థిని ప్రకటించిందని. టీడీపీ,జనసేన,తాజాగా బిజెపి ఉమ్మడి అభ్యర్థిని ప్రకటించడంలో పార్టీలో కొంతజాప్యం జరుగగుతోందన్నారు.అంతేకాక లోకల్ అభ్యర్థిని కాదని ,నాన్ లోకల్ అభ్యర్థిని ప్రకటిస్తే స్థానికంగా కొంత ఇబ్బంది ఎదురవుతుందన్నారు. అభ్యర్దని ప్రకటించే ముందు అధిష్టానం లోకల్ అభ్యర్థులకు అవకాశం ఇస్తే బాగుంటుందని ఆయన సూచించారు.పార్టీ దృష్టిలో పెట్టుకుని పూర్వం నుంచి పార్టీకి సేవలు చేసి పార్టీ అబివృద్ధి పాటుపడిన వారిని గుర్తించి టిక్కెట్ కేటాయిస్తే ఇక్కడ విజయం తథ్యమని సాంబశివరావు అన్నారు. బాదుడే బాదుడు,కాగా తాము పార్టీ ఆదేశాలు మేరకు పార్టీకి సేవలు చేస్తూ నియోజకవర్గంలో రాష్ట్రనికి ఇదేం ఖర్మ ,బాధుడేబాదుడు ,తదితర కార్యక్రమాల్లో రామచంద్రపురం టీడీపీ ఇన్ ఛార్జ్‌తో కలిసి పార్టీకి ఎంతో కృషిచేయడం జరిగిందని ఆయన గుర్తుచేశారు.అలాగే తమ అభ్యర్థిత్వాన్ని కూడా పార్టీ అదిష్టానం పరిశీలించాలని సాంబశివరావు కోరారు.అనంతరం టీడీపీ మహిళా నాయకురాలు పెంకే అన్నపూర్ణమాట్లాడుతూ నాలుగేళ్లుగా మేము పార్టీకి కష్టపడి పనిచేస్తూనే ఉన్నామన్నారు.నాన్‌లోకల్ అభ్యర్థికి టికెట్ ఇస్తే ఇక్కడ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె స్పష్టం చేశారు.లోకల్ అభ్యర్థికి టికెట్ ఇస్తే ఖచ్చితంగా గెలుపోందుతారని ఆమె జోస్యం చెప్పారు.మా కుటుంబ సభ్యుల్లో ఎవరికి టికెట్ ఇచ్చినా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నపూర్ణ ఈసందర్భంగా స్పష్టం చేశారు. రెడ్డి సుబ్రహ్మణ్యం ఇన్ ఛార్జ్ బాద్యతలు స్వీకరించిన్పటినుంచి పార్టీకి కృషిచేసిందేమీలేదన్నారు.ఇప్పటికీ కూడా ఆయన దారి ఆయన ఎతుక్కోవడం తప్ప పార్టీలో ఎవరికీ గుర్తింపు ఇవ్వలేదని టీడీపీ ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యంపై ఈసందర్భంగా మండిపడ్డారు.మేడిశెట్ట సూర్యనారాయణ మాట్లాడుతూ 2014 -2019వరకు పార్టీలోపనిచేయడం జరిగిందన్నారు.వైసీపీ వచ్చిన తర్వాతే అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందన్నారు.పార్టీ సమర్ధవంతమైన లోకల్ నాయకుడికి సీటు కేటాయిస్తే తప్పని సరిగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఘనవిజయం సాధించడం జరుగుతుందన్నారు.పెంకే శివతేజ మాట్లాడుతూ తాను చదువు పూర్తయిన తర్వాత తమ తల్లిదండ్రులు తో పాటు తెలుగుదేశం పార్టీలో చేరి పార్టీ అబివృద్ధికి తన వంతు సేవలందించానని ఇప్పటికే ఇక్కడ వైఎస్సార్ సీపీ తరపున ఆపార్టీ యువతకు అవకాశం ఇచ్చిందని అలాగే ఇక్కడ ఉమ్మడి అభ్యర్థిగా యువతకు అవకాశం ఇస్తే తాను పోటీకి సిద్దంగా ఉన్నట్లు చెప్పారు. మాకుటుంబమంతా తెలుగు దేశంపార్టీకే సేవలందింస్తూ పార్టీ అబివృద్ధి కృషి చేస్తున్నామని టిక్కెట్ విషయంలో అధిష్టానం మంచి నిర్ణయం తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో మేడిశెట్టి వెంకటరమణ, యాండ్ర సుబ్రహ్మణ్యం,పిల్లి శ్రీను, పోతుల మాధవ,తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీలో సామాజిక న్యాయం లేదు

- కష్టపడ్డ కార్యకర్తలను విస్మరిస్తున్నారు
- త్వరలో మా కుటుంబాలన్నీ సైకిల్ ఎక్కబోతున్నాయి :సయ్యద్ జిలాని భాష



**పామూరు, మార్చి 10 (శ్రీచక్ర) :**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తకు విలువలేదని, కష్టాన్ని గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేసిన కరుడుగట్టిన వైయస్సార్ అభిమాని సయ్యద్ జిలాని భాష. ఆదివారం శ్రీ చక్ర ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పార్టీలో పైరవీలు చేసి చాడీలు చెప్పే వాళ్ళకి మంచి జరుగుతుందని ముఖ్యంగా అధికారం వస్తుందని, పార్టీ కోసం కష్టం చేసిన వ్యక్తులకు మాత్రం గుర్తింపు గౌరవం లేదని ఆయన స్పష్టం చేశారు. పామూరు మండల నాయకత్వం పూర్తిస్థాయిలో విఫలం అయిందని అన్నారు. తెలుగుదేశం పార్టీలో సమర్ధవంతమైన నాయకత్వం ఉందని, డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి సమర్థవంతమైన నాయకుడని నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం సాగుతుందని, కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి డాక్టర్ ఉగ్ర కే సాధ్యమని ప్రతి ఒక్కరు అంటున్నారని, అందుకనే త్వరలో మా బంధువులతో సహా కలిపి మా కుటుంబాలన్నీ తెలుగుదేశం పార్టీలో చేయడం జరుగుతుందని అన్నారు. పామూరు మండలంలో పటిష్టమైన పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు ల నాయకత్వం పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. వచ్చేవారం డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అమీర్ బాబు,షేక్ గౌస్ బాషా, కోడిగుంపల నాయబ్ రసూల్, ఆర్ఆర్ రఫీ, పత్తు మస్తాన్ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత శ్వాసకోశ వైద్య శిబిరాన్ని నిర్వహించిన గాంధీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మీసాల





**పామూరు, మార్చి 10 (శ్రీచక్ర) :**

ప్రముఖ వైద్యులు గాంధీ హాస్పిటల్ అధినేత డాక్టర్ మీసాల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాంధీ హాస్పిటల్ మూడవ వార్షికోత్సవ సందర్భంగా హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత శ్వాసకోశ వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరంలో దీర్ఘకాలిక దగ్గు ,కఫం, ఆస్తమా, నెమ్ము, అలర్జీ, నిద్రలో గురక పెట్టడం, గుండె పరీక్షలు మొదలగు పలు వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. రోగులను పరీక్షించి వారికి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా గాంధీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మీసాల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి బుధవారం షుగర్ పరీక్షలు ఉచితంగా హాస్పిటల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. గడచిన మూడు సంవత్సరాల కాలంలో తనకు సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు పామూరు పరిసర ప్రాంత ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## పోషణ పక్వాడ పోషణ ఆహార పక్షోత్సవాలు

**ద్వారకాతిరుమల, మార్చి10 (శ్రీచక్ర) :**

జంగారెడ్డిగూడెం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోగల ద్వారకాతిరుమల సెక్టార్లు లో నీ ఈనెల 9వ తారీకు నుంచి 23వ తారీకు వరకు జరుగుతున్న ఆహార పక్షోత్సవాల్లో రెండో రోజైన ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుండుగొలనుకుంట గ్రామంలో అంగన్వాడి కేంద్రాల వారు కలిసి నిర్వహించిన న్యూట్రి గార్డెన్లో కిచెన్ గార్డెన్లో గురించి గర్భిణీలకు బాలింతలకు తల్లులకు కూరగాయలు ఆకుకూరలు వాటి గురించి వివరించి మనం తీసుకునే ఆహారాల్లో వాటిని వాడటం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించి అందరూ పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శెట్టి గోపాలకృష్ణమూర్తి ఏపీసిఎన్ఎఫ్ ఇంచార్జ్ అలాగే అంగన్వాడి కార్యకర్తలు అనంతలక్ష్మి, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.



# మహిళలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టాలి

**వేలేరుపాడు, మార్చి10 (శ్రీచక్ర) :**

మహిళలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టాలి అని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మన్నవ యామిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక సిపిఐ కార్యాలయంలో మహిళా సమాఖ్య మండల కార్యదర్శి కరటం సీతామహాలక్ష్మి అధ్యక్షతన ఆదివారం మహిళా సమాఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ముందుగా సిపిఐ కార్యాలయం నుండి వేలేరుపాడు ప్రధాన కూడలి వరకు నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న యామిని మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం విశిష్టతను సుదీర్ఘంగా తెలియజేశారు.మహిళల రక్షణ కొరకు అనేక చట్టాలు తీసుకొచ్చిన అవి సక్రమంగా అమలు చేయడం లేదన్నారు.రాజకీయ లబ్దికోసం ప్రభుత్వాలు తమ ఇష్టానుసారమైన నిర్ణయాలతో మహిళలకు తీరని అన్యాయం చేస్తుందన్నారు.తప్పు చేసిన వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించగలిగిననాడే వ్యవస్థలో మార్పు వస్తుందన్నారు.మహిళలు ఐక్యతగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.వెట్టి చాకిరి నుండి విముక్తి కల్పించాలని,మహిళా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,పనికి తగిన వేతనం ఇవ్వాలని,మహిళలపై దాడులను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు.నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్న వారిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.వారి గెలుపు మనందరికీ ఎంతో అండగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రతి ఓటరు ఆలోచించి ఓటు వెయ్యాలన్నారు.నిరంతరం మన సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.దాని వలన భవిష్యత్ తరాలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో కారం కుమారి, మడకం దేశమ్మ,బాడిస అనంతలక్ష్మి,పిట్టా జయ,కారం రాజమ్మ,సరియం విమల,సొడే భద్రకేళి,సొడే చిన్నమి,బంధం రాజమ్మ,పిట్టా దేశమ్మ,బంధం సీత తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ పోషణ ఆహార పక్షోత్సవాలు



**ద్వారకాతిరుమల, మార్చి10 (శ్రీచక్ర) :**

జంగారెడ్డిగూడెం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోగల ద్వారకాతిరుమల సెక్టార్లు లో నీ ఈనెల 9వ తారీకు నుంచి 23వ తారీకు వరకు జరుగుతున్న ఆహార పక్షోత్సవాల్లో రెండో రోజైన ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ద్వారకాతిరుమల గ్రామంలో నాలుగు అంగన్వాడి కేంద్రాల వారు కలిసి నిర్వహించిన న్యూట్రి గార్డెన్లో కిచెన్ గార్డెన్లో గురించి గర్భిణీలకు బాలింతలకు తల్లులకు కూరగాయలు ఆకుకూరలు వాటి గురించి వివరించి మనం తీసుకునే ఆహారాల్లో వాటిని వాడటం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించి అందరూ పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు మాణిక్యాంబ. కృష్ణవేణి. భవాని మరియు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# శుభోదయం పామూరు కార్యక్రమమును ప్రారంభించిన టీడీపీ నేతలు



**పామూరు, మార్చి 10 (శ్రీచక్ర) :**

పామూరు పట్టణంలో తెలుగుదేశం నాయకులు వినూత్నమైన కార్యక్రమానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రతి వీధిలో వారు పర్యటిస్తూ ప్రతి గడపకు చేరుకొని మన కనిగిరి మన ఉగ్ర అనే నినాదం అందరికీ వినిపిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో పలువురు తటస్థంగా ఉన్న వ్యక్తులను ప్రత్యేకంగా కలుస్తూ వారికి అన్ని విధాల భరోసా కల్పిస్తూ తెలుగుదేశం పార్టీలోకి వచ్చే విధంగా ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తున్నారు. ఆదివారం ఉదయం ఒరవకట్ట వీధిలో వైయస్సార్ పార్టీ అభిమాని పటాన్ ఖాజావలిని కలిసి ప్రస్తుత రాష్ట్ర పరిస్థితిని ఆయనకు వివరించి తెలుగుదేశం పార్టీలోకి రావాల్సిందిగా ఆహ్వానించారు. టిడిపి శ్రేణులు ఆహ్వానాన్ని అంగీకరించిన ఆయన త్వరలో సైకిల్ ఎక్కుతానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లా నరసింహారావు, కోటిరెడ్డి, తడికమల్ల సుబ్బారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు, డోలా శేషాద్రి, షేక్ కాజా రహమతుల్లా, సయ్యద్ అమీర్ బాబు, పత్తు మస్తాన్, ఆర్ఆర్ రఫీ, ముబీన మౌలాలి, కోడిగుంపల నాయబ్ రసూల్, సయ్యద్ జిలాని భాష పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సిద్ధంకు మేము సిద్ధమే..

- జగనన్న కోసం మేమంతా సంసిద్ధం : గంటా రమణయ్య



**పామూరు, మార్చి 10 (శ్రీచక్ర) :**

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం నుండి సమరానికి మేము సిద్ధం అంటూ మండలం లోని వగ్గం పల్లి గ్రామంలో నుండి గంటా రమణయ్య ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో సిద్ధం సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా గంటా రమణయ్య మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడు కనివిని ఎరుగని రీతిలో అద్దంకి నియోజకవర్గం మేదరమెట్ల వద్ద జగనన్న సిద్ధం సభ జరుగుతుందని, రాష్ట్రం నలుమూలల నుండి ప్రజలు భారీ సంఖ్యలో హాజరవుతున్నారని, అందులో భాగంగా సిద్ధం సభకు పామూరు మండలం నుండి భారీ సంఖ్యలో బయలుదేరుతున్నామని ఈ సభ ద్వారా జగనన్న చేసిన సంక్షేమ పథకాలు, ప్రజలకు చేయబోతున్న పథకాల గురించి విశ్లేషిస్తారని గంటా రమణయ్య పేర్కొన్నారు. కే చెన్నకేశవులు, చిలంకూరు మాజీ సర్పంచ్ జి భాస్కర్, ఆర్ మాచర్ల, కే వేబు,, జి మధు, కే నాగేష్, ఎన్ నాగార్జున, కే రామసుబ్బారెడ్డి, కే సామ్సన్, తదితరుల ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో సిద్ధం సభకు బయలుదేరారు.

# పోలవరం ఎమ్మెల్యే టికెట్ బొరగం శ్రీనివాసులుకి ఇవ్వాలి

- వేలేరుపాడు టిడిపి నేతలు కార్యకర్తలు డిమాండ్



**వేలేరుపాడు, మార్చి10(శ్రీచక్ర) :**

పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ బొరగం శ్రీనివాసులకు ఇవ్వాలని వేలేరుపాడు టిడిపి నేతలు కార్యకర్తలు డిమాండ్ చేశారు.ఆదివారం వేలేరుపాడు లోని పార్టీ కార్యాలయంలో టిడిపి మండల నాయకులు కార్యకర్తలు అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ మాట్లాడుతూ వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో టిడిపి బలోపేతానికి బొరగం శ్రీనివాసులు ఎంతో కృషి చేశారని అన్నారు.నాయకులకు,కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్న బొరగం శ్రీనివాసులకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కోరారు.సోషల్ మీడియాలో పోలవరం ఎమ్మెల్యే టికెట్ ను పొత్తుల్లో భాగంగా జనసేనకు కేటాయించారని వస్తున్న వార్తలో నిజం లేదన్నారు.ఈ వార్తలను ఎవరు నమ్మొద్దని అశోక్ అన్నారు.భవిష్యత్తులో టిడిపి పార్టీ మరింతగా ప్రజల మన్ననలు పొందాలంటే శ్రీనివాసులకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.శ్రీనివాసులకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ప్రజా ప్రతినిధులు,వార్డ్ మెంబర్స్, బూత్ ఇన్చార్జిలు,గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం సీటు తెలుగుదేశానికి ఇవ్వాలసిందే ?



**కుక్కునూరు, మార్చి10(శ్రీచక్ర) :**

తెలుగుదేశం, జనసేన పొత్తు మొదట్లో బాగానే ఉన్నా రాను రాను ఇబ్బందికరంగా మారుతుంది.పొత్తులో భాగంగా కొన్ని సీట్లు జనసేనకు ఇవ్వాల్సింది ఉండగా, ఊహించని విధంగా బిజెపి కూడా జతకట్టడంతో సీట్ల పంపకంలో విభేదాలు తలెత్తుతున్నాయి.పోలవరం సీటు తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మారిందనేది చెప్పకనే చెప్పవచ్చు.ఈ క్రమంలోనే కష్టకాలంలో కూడా పార్టీని ముందుకు నడిపించిన ఘనత బొరగం శ్రీనివాస్ కు దక్కుతుంది. గోదావరిలో సమయంలో ప్రజలతోనే ఉంటూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్న ఘనత మన బరగం శ్రీనివాసరావు ది.అలాగే కార్యకర్తలు దుర్గం శ్రీనివాసరావు మాకు అన్ని విధాలుగా ఆదుకుంటున్న నాయకుడు అదే విధంగా గత ఐదు సంవత్సరాలుగా ప్రజల్లో ఉన్న వ్యక్తి మా పూర్తి మద్దతు వర్గం శ్రీనివాసరావుకి అని కార్యకర్తలు కూడా తెలియజేయడం జరిగింది.

అదేవిధంగా చంద్రబాబు నాయుడు జైలుకు వెళ్లిన సందర్భంలో పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన వ్యక్తి పవన్ కళ్యాణ్.ఆ సందర్భంలో పవన్ కళ్యాణ్ చంద్రబాబుకు మద్దతుగా నిలవడంతో తెలుగు తమ్ముళ్లకు కూడా కొంత ఉత్సాహం ఇచ్చింది.ఈ విషయం అప్పట్లో సంతోషకరంగానే ఉన్నా సీట్ల పంపకంలో మాత్రం విభేదాలు బొగ్గు మంటున్నాయి.పోలవరం ఎమ్మెల్యే సీటు జనసేనకు వెళుతుందనే ప్రచారంతో, ముందస్తుగా తెలుగుదేశం కార్యకర్తలు కుక్కునూరులో సమావేశమయ్యారు.పోలవరం సీటు ఎట్టి పరిస్థితుల్లోనూ తెలుగుదేశంకు తప్ప మరెవ్వరికీ కూడా ఇవ్వద్దని ముక్తకంఠంతో నినదించారు.రాష్ట్రంలో బంపర్ మెజారిటీగా గెలిచే ఏకైక సీటు పోలవరం సీటు అని కుక్కునూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొలిశెట్టి నాగేశ్వరరావు,ఉపాధ్యక్షులు మధుర వెంకటరమణ,ఉప సర్పంచ్ ఇచ్చుక రాజు, మారేడుబాక ఎంపీటీసీ ముప్పాల సాంబశివరావు, తెలుగుదేశం నాయకులు బొల్లు కృష్ణ,చుంచు సత్యనారాయణ, సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, పెద్ద ఎత్తున మండలంలోని తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# వాహనదారులకు అవగాహన కల్పించిన ఎస్ఐ



**కుక్కునూరు, మార్చి10(శ్రీచక్ర) :**

కుకునూరు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు లో వాహనదారులు ప్రతి ఒక్కరి లైసెన్సులను, బండి పేపర్లు పరిశీలించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, బండి పేపర్లు, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని వాహనదారులకు చుచించారు. వెహికల్ చట్టాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

# గిరిజన సంఘం మరియు సిపిఎం ఆధ్వర్యంలో ఏజెన్సీ బంద్





**జీలుగుమిల్లి, మార్చి 10 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన దగ డిఎస్సి ని రద్దుచేసి ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్సీ ద్వారా గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏపీ గిరిజన సంఘం జిల్లా నాయకులు తెల్లం దుర్గారావు అన్నారు ఆదివారం రాష్ట్ర వ్యాప్త ఏజెన్సీ బందులో భాగంగా జీలుగుమిల్లి మండల కేంద్రంలో బంద్ విజయవంతం అయింది వ్యాపార సంస్థల స్వచ్ఛందంగా మూసివేశారు ఆదివారం కావడంతో ప్రభుత్వ కార్యాలయాన్ని మూతపడ్డాయి ఈ సందర్భంగా ఏపీ గిరిజన సంఘం సిపిఎం ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో ప్రదర్శన నిర్వహించారు అనంతరం జగదంబ సెంటర్లో కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి దుర్గారావు మాట్లాడారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ పైన గిరిజనుల పైన దారుణమైన కుట్ర చేస్తుందన్నారు ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 6100 డీఎస్సీ లో పశ్చిమ ఏజెన్సీకి రెండు పోస్టులు దక్కటం సిగ్గు సెట్ అన్నారు ఇది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలో భాగమన్నారు జీవో నెంబర్3 యధాతథంగా అమలు చేసి ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్సి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఏజెన్సీలో అటుహక్కులు చట్టాన్ని అమలు చేయాలని గిరిజన చట్టాలకు రక్షణ కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు గుండె గంగరాజు సిపిఎం నాయకులు ఎన్ వి అప్పారావు చిట్టి బొమ్మ కొండల రావు నల్ల భీమశంకరం కారం మల్లు దొర చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# గురువును మించిన దైవం లేదు..!

- మీ ఆత్మీయతను ఎన్నడూ మరువను..!
- ఉదయగిరి నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్

**ఉదయగిరి/వింజమూరు, మార్చి10(శ్రీచక్ర) :**

గురువుకు మించిన దైవం లేదని మీ ఆత్మీయతను ఎన్నడూ మరువను అని ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. వింజమూరులోని ఎస్వీ కళ్యాణ మండపంలో ఆదివారం నాడు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాకర్ల సురేష్ మాట్లాడుతూ తల్లి తండ్రి తర్వాత ఉపాధ్యాయులను దైవంగా చూస్తానని ఆయన తెలిపారు. సుధీర ప్రాంతాల నుండి అనేక కష్టనష్టాలకు ఓర్చి ఇంత దూరం వచ్చిన మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మెట్ట ప్రాంతంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదివి అంచలంచెలుగా ఎదిగి అమెరికాకు వెళ్లిన నేను పుట్టిన గడ్డపై మమకారంతో ఈ ప్రాంత అభివృద్ధి సంపద సృష్టించేందుకు వచ్చానని మీరందరూ ఆదరిస్తే మార్పు తీసుకొస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. విద్య వైద్యానికి పెద్దపీట వేస్తానని తెలిపారు. కనుక వచ్చే ఎన్నికల్లో మీరందరూ నాకు అండగా నిలవాలని కోరారు. అంతకుమునుపు ఎల్ సి రమణారెడ్డి మాట్లాడుతూ కాకర్ల సురేష్ గత రెండు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఎనలేని సేవలు అందిస్తున్నారన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్, రోగుల ఆరోగ్యం కోసం ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య రథం చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు యువతను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు మహిళలు మహారాణులు చేసేందుకు టైలరింగ్, బ్యూటిషన్ కోర్సులు మూగ జీవాల కోసం ఎడారి ప్రాంతంలో బోరింగులు అభాగ్యులకు ఆర్థిక సహాయం నూతన వధూవరులకు పెళ్లి కానుకలు అందజేస్తూ అందరి ఇంట ఆపద్బాంధవుడు అయ్యాడు, కాకర్ల సురేష్ అని అన్నారు .ఆయన ఈ నియోజకవర్గంలో జన్మించడం ఇక్కడ అభివృద్ధి కోరుకోవడం మన అదృష్టంగా భావించి మనమందరం ఆయనకు అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. అదేవిధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఎన్నికల హామీలో భాగంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తానని తెలిపి, ఐదు సంవత్సరాలుకాలయాపన చేసి కల్లబొల్లి మాటలతో మన గొంతు నొక్కుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వాన్ని నమ్ముకుంటే మనం అధోగతి పాలవుతామని ఈ ప్రభుత్వానికి చమరగీతం పాడి టిడిపిని అధికారంలోనికి తెచ్చుకొని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకొని కాకర్ల సురేష్ ను ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. చప్పట్లతో ఉపాధ్యాయులు అందరూ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మండలాల వారీగా కాకర్ల సురేష్ ను ఉపాధ్యాయుల బృందం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యా యులు ప్రభుత్వ ఉపాధ్యాయులు సంక్షేమ వసతి గృహాల వార్డెన్ లు సిబ్బంది అభిమానులు తదితరులు ఉన్నారు.





# ఈ నెల 12 న భీమవరంలో సూపర్ స్టార్ కృష్ణ విగ్రహం ఆవిష్కరణ





**రాజమహేంద్రవరం. మార్చి10 (శ్రీచక్ర) :**

ప్రముఖ సినీ హీరో సూపర్ స్టార్ పద్మభూషణ్ డాక్టర్ ఘట్టమనేని కృష్ణ విగ్రహాన్ని భీమవరంలో అభిమానులు ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డులోని ఎడ్వర్డ్ చెరువును ఆనుకొని ఏర్పాటు చేసిన సూపర్ స్టార్ కృష్ణ కాంస్య విగ్రహావిష్కరణ ఈ నెల 12 వ తేదీ ఉదయం 11.30 గంటలకు చేయ నున్నట్లు కృష్ణ, మహేష్ ఫ్యాన్స్ తరుపున రాయ ప్రోలు శ్రీనివాసమూర్తి శనివారం తెలిపారు. రోజు ఉదయం 9.30 గంటలకు పద్మాలయ థియేటర్ వద్ద నుంచి విగ్రహ ప్రాంతం వరకు భారీ ఊరేగింపు నిర్వహించ నున్నట్లు తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం ప్రక్కనే ఉన్న త్యాగరాజ భవనంలో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.రాష్ట్ర ఘట్టమనేని కృష్ణ మహేష్ అభిమాన సంఘాలు ఈ సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేసి విగ్రహం ఏర్పాటు చేసిన వారికి భీమవరం టౌన్ వైడ్ అభిమానులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# అల్ ఖైర్ ఫంక్షన్ హాల్ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ



**ఉదయగిరి, మార్చి 10 (శ్రీచక్ర) :**

ఉదయగిరి పట్టణంలోని అల్ ఖైర్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తి కావడంతో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా 100 మంది సిబ్బందికి పేదలకు ఉచితంగా అల్ ఖైర్ బ్రదర్స్ బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫంక్షన్ హాల్ అభ్యున్నతికి సిబ్బంది ఎంతగానో కృషి చేశారని అందుకు కృతజ్ఞతగా బట్టలతో సిబ్బందికి సత్కారం చేశామన్నారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రాబోతున్నామన్నారు.

# 50వేల మెజార్టీతో గెలిపిస్తాం..!





- ఉదయగిరి ముస్లిం మైనార్టీ మహిళల భరోసా!
- మహిళలకు ఆర్థిక స్వాతంత్రం కోసం కృషి చేస్తా!
- తాగునీరు సమస్య పరిష్కారం కోసం మొదటి ప్రాధాన్యత..!
- టిడిపి జనసేన బిజెపి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

**ఉదయగిరి/వింజమూరు, మార్చి 10 (శ్రీచక్ర) :**

మునుపెన్నడు లేని విధంగా రికార్డులు తిరగరాస్తు 50 వేల మెజార్టీతో గెలిపిస్తామని ఉదయగిరి ముస్లిం మైనార్టీ సోదరులు సోదరీమణులు కాకర్ల సురేష్ కు భరోసా ఇచ్చారు. వింజమూరు మండల కేంద్రంలోని బొమ్మ రాజుచెరువు సమీపంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయగిరి ముస్లిం మైనార్టీ మహిళలు ముస్లిం సోదరులు ఆదివారం నాడు స్థానిక ఉదయగిరి మైనారిటీ నాయకులు రియాజ్ ఆధ్వర్యంలో సుమారు 500 మంది టిడిపి పార్టీలో ఉదయగిరి ఇంచార్జ్ కాకర్ల సురేష్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నాయకులు మాట్లాడుతూ 50 వేల మెజారిటీతో ఉదయగిరి పై తెలుగుదేశం జెండా ఎగరవేస్తామన్నారు. వారికి ప్రధానంగా ఉన్న సమస్యలను కాకర్ల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా త్రాగునీరు రోడ్లు విద్యుత్ దీపాలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కాకర్ల మాట్లాడుతూ నాకు తోడుగా ఉండండి మీకు అండగా ఉంటానని మనందరి భరోసా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి చేసుకుంటేనే సాధ్యమవుతుందన్నారు. 13వ తేదీ నుండి సీతారాంపురం చిన్న నాగంపల్లి నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయగిరి మైనారిటీ నాయకులు రియాజ్ ఆధ్వర్యంలో ఇంతమంది నాకు మద్దతు తెలపడం ఆనందంగా ఉందన్నారు. త్వరలోనే మీ అందరిని కలుసుకుంటానని మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఆర్థిక స్వాతంత్రం వచ్చిన నాడే కుటుంబాలు బాగుపడతాయని దానికోసం పాటు పడతానన్నారు. ఉదయగిరి నాయకులు పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ మన్నేటి వెంకటరెడ్డి బయన్నల ఆధ్వర్యంలో ఉదయగిరి పట్టణంలో త్వరలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం అందరికీ అనువైన స్థలంలో ఏర్పాటు చేస్తానన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి జీవన ప్రమాణాలు మారుస్తానని కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ముస్లిం మైనార్టీ సోదరులు సోదరీమణులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీల కలయిక చారిత్రాత్మకమైంది



**గూడూరు, మార్చి 10(శ్రీచక్ర) :**

మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ తన స్వగృహం నందు మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన, బీజేపీల కూటమిని పార్టీ సభ్యులుగా మేము అందరం స్వాగతిస్తున్నాము రాష్ట్రంలో నెలకొన్న క్లిష్టపరిస్థితుల ఆధారంగా అధినేత చంద్రబాబు నాయుడు పొత్తు నిర్ణయం తీసుకున్నారు వైసీపీ నిరంకుశ పాలనను తుదముట్టించేందుకు బిజెపి-టిడిపి-జనసేన కలిసి పోటీ చేయనున్నాయి.ఈ పాలనలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడింది అప్పులాంధ్ర ప్రదేశ్ గా మార్చింది ప్రభుత్వం కులంతో సంబంధం లేకుండా బీసీలు, ఎస్సీ, ఎస్టీలపై దాడులు ఈ ప్రభుత్వంలో జరిగాయి.వైసీపీ పాలనలో ప్రభుత్వం అంటే కేవలం జగన్ రెడ్డి, విజయసాయి రెడ్డి, సజ్జల రామకృష్ణరెడ్డి, ధనుంజయ్ రెడ్డిగా మారింది ఈ ప్రభుత్వంలో బీసీలను ఎంత హీనంగా చూశారో వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధ్యక్షుడు జంగా కృష్ణ మూర్తి మాటల్లోనే విన్నాం.బీసీలకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు లాంటింది. మొన్న జరిగిన జయహో బీసీ కార్యక్రమం ద్వారా మరోసారి రుజువైంది ఇంత అరాచక జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు మూడు పార్టీలు కలిసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్నాయి తెలుగు ప్రజల కోసం, ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ సంకల్పించిన మహాయజ్ఞానికి ఇటు జనసేనతో పాటు, బీజేపీ కూడా కలిసి వస్తోంది. నారాచంద్రబాబునాయుడు దార్శనిక పాలన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రక్షగా ఉంటుందని మేము నమ్మాము, అతి పెద్ద జాతీయ పార్టీతో పాటు దేశం మొత్తం మాకు మద్దతిస్తోంది.

## తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సునీల్ కుమార్, విజయానికి తన వంతు కృషి చేస్తా

- కనుమూరు హరిచంద్ర రెడ్డి





**గూడూరు, మార్చి 10(శ్రీచక్ర) :**

గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హరిచంద్ర రెడ్డి టిడిపి నాయకులతో సమావేశం అయ్యారు గూడూరు పట్టణానికి చెందిన పారిశ్రామిక వేత్త మాజీ వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కనుమూరు హరిచంద్ర రెడ్డి ఇటీవల వైసిపి వీడీ తెలుగుదేశం పార్టీలో చేరారు . ఈ క్రమంలో ఆదివారం కనుమూరు హరిచంద్ర రెడ్డి గూడూరు పట్టణానికి విచ్చేశారు స్థానిక విజ్ఞేశ్వరపురం వద్ద టీడీపీ జనసేన కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికి స్కూటర్ ర్యాలీతో టిడిపి కార్యాలయానికి చేరుకున్నారు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి హరిచంద్ర రెడ్డి మాజీ ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు ఎన్నికల్లో నిర్వహించాల్సిన కార్యాచరణ పై చర్చించారు . ఈ సందర్భంగా హరిచంద్ర రెడ్డి మాట్లాడుతూ స్థానికుడైన సునీల్ కుమార్ విజయానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు వెంకటేశ్వరరాజు భాస్కర్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట చెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థానానికి బంగారు ఆభరణాల కాసుల హారం అందజేసిన సతీష్, శ్రీనివాస్ కుటుంబం





**సూళ్లూరుపేట ప్రతినిధి, మార్చి 10(శ్రీచక్ర) :**

శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానము, సూళ్ళూరుపేట, తిరుపతి జిల్లా శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారికి బంగారు లక్ష్మీ కాసులు హారం(034గ్రా 400 మీ. గ్రా) శ్రీ డా.కె. సతీష్ శ్రీనివాస కుటుంబ సభ్యులు, చెన్నై వారు ధర్మకర్తల మండలి సభ్యులు ముప్పాళ చంద్రశేఖర్ రెడ్డి, కర్లపుడి సురేష్ బాబుల ద్వారా దేవస్థానమునకు అందజేయుట జరిగినది మరియు దేవస్థానము నందు జరుగు నిత్య అన్నదానమునకు శ్రీ మొగ్గులూరు బాలసుబ్రమణ్యం కుటుంబ సభ్యులు, సూళ్ళూరుపేట వారు రూ.65,000/-లు నగదును విరాళము యిచ్చుట జరిగినది. డబ్బుగుంట వెంకటేశ్వర్లు, సహాయ కమీషనరు మరియు ార్యనిర్వహణాధికారి. పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమమే మా లక్ష్యం

**- బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు మర్లపల్లి గోపికృష్ణ**

**కోట, మార్చి 10(శ్రీచక్ర) :**

బీసీ కులాల్లో ఉన్న నిరుపేదలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు మర్లపల్లి గోపికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం కోట మండలంలోని బిసి కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీల సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తమ కార్యాలయంకు సంప్రదించాలని ఈ సందర్భంగా.అంతేకాకుండా బీసీ కులాలకు సంబంధించిన ప్రతి ఒక్కరికి చేయూతను అందించాలనే లక్ష్యం తో ఈ కార్యాలయం నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఈ కమిటీలు 11 మంది సభ్యత్వం తీసుకోవడం జరిగింది.బీసీ కులాల్లో ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి చేయూత,బీసీ పేద విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ,బీసీ వృద్ధులకు చేయూత,బీసీ కులంలో ఎవరైనా మృతి చెందితే అంత్యక్రియలకు చేయూత,అదేవిధంగా అనాధ పిల్లలకు చేయూతను అందించేవిధంగా అజెండాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కులాల అధ్యక్షులు మర్లపల్లి గోపికృష్ణ,ఇరగరాజా రవి,హరీష్,తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.




## తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా బొల్లినేని



**ఉదయగిరి, మార్చి10(శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా బొల్లినేని వెంకట రామారావు నియమించినట్లు ఉత్తర్వులు ఇచ్చారు. బొల్లినేని వెంకట రామారావు కు తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించడం తో ఆయన అభిమానులు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్ట కాలంలో పార్టీకి అండగా ఉండి గత ప్రభుత్వంలో శాసనసభ్యులుగా ఎన్నికై నియోజకవర్గానికి సుమారు 3600 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టి ఉదయగిరి రూపురేఖలు మార్చడంలో ఆయన కృషిని ఎనలేనిది అని కొనియాడారు. ముఖ్యంగా కావలి సీతారాంపురం జాతీయ రహదారి నిర్మాణంలో ఆయన కృషి అనలైంది అని అలాగే కొండాపురం మండలంలో కామధేను బ్రీడింగ్ సెంటర్ ప్రాజెక్ట్ , ఉదయగిరి వింజమూరు 50 పడకల ఆసుపత్రి తదితర ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలుపరిచారని అన్నారు. ఆయన చేసినటువంటి సేవలను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గుర్తించి ఆయనకు తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించడం నియోజకవర్గ ప్రజలకు నాయకులకు అభిమానులకు అందరికీ ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

## ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పావని అనే అమ్మాయికి సాయం చేసిన దాతలు




**గూడూరు రూరల్, మార్చి 10(శ్రీచక్ర) :**

విందూరు గ్రామంలో ప్రగతి సేవ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతున్న "పావని" అనే భాదితురాలికి రూ.5000 /- రూపాయలు విలువ చేసే ఫల సరుకులు, కూరగాయలు, బియ్యం బస్తా మరియు రూ.000/- విలువ చేసే డ్రై ఫ్రూట్స్ ను కూడా అందించిన ఈ కార్యక్రమానికి దాతలైన సంస్థ సభ్యుడు అయిన ఐ.టి.ఐ ప్రభాకర్ మిత్రుడు రమేష్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సహాయ సహకారముతో సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సంస్థ కార్యవర్గ సభ్యులు పీడీ కరీముల్లా ఐటిఐ ప్రభాకర్, వాచ్ షాప్ రాము, దయాకర్ ఎక్సైజ్ కుమార్ నాయుడు, నాగరాజు, గ్రామస్తులు ఎస్.కె అబ్దుల్లా, అంగన్వాడీ టీచర్ కోటేశ్వరమ్మ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధం బహిరంగ సభకు గూడూరు నుండి భారీగా తరలి వెళ్లిన వైసిపి నాయకులు




**గూడూరు రూరల్, మార్చి 10(శ్రీచక్ర) :**

ప్రకాశం జిల్లా అద్దంకి రోడ్డులో జరుగుతున్నటువంటి జగనన్న సిద్ధం సభకు గూడూరు నియోజకవర్గం సమన్వయకర్త మరియు శాసనమండలి సభ్యులు ప్రభుత్వ విప్ అయినటువంటి మేరీగా మురళీ బస్సులను దగ్గరుండి పంపించడం జరిగింది వారితోపాటు గూడూరు పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ గారు గూడూరు మండల అధ్యక్షులు బూదూరు గురవయ్య గారు 24 సోసైటీ చైర్మన్ అట్లా శ్రీనివాసులు రెడ్డి కొండూరు సునీల్ రెడ్డి గూడూరు మండల కన్వీనర్ మల్లు విజయకుమార్ రెడ్డి వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు కాంద్ర నారాయణరెడ్డి సుధీర్ రెడ్డి పూర్ణ చంద్ర చింతం రెడ్డి సురేష్ రెడ్డి కోదండన్న ముస్లిం మైనార్టీ మగ్దుం జలీల్ జమళ్ళ వాసు కొట్టు అశోక్ మరియు నాయకులు పార్టీ కార్యకర్తలు వైయస్సార్ పార్టీ జెండా ఊపి బస్సులు సిద్ధం సభకు పంపడం జరిగింది.

## రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసరాలు సరుకులు పంపిణీ




**గూడూరు రూరల్, మార్చి 10(శ్రీచక్ర) :**

రోటరీ వారోత్సవాల్లో భాగంగా స్థానిక డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ నందు వృద్ధులకు నెలకు సరిపడా నిత్యవసరాలను ఇవ్వడం జరిగినది. సీనియర్ రొటేరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ వెస్ట్ క్లబ్ ఏడు రోజులు పాటు ప్రతిరోజు కార్యక్రమాలు జరపటం అభినందనీయమని ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన సేగు శ్రీనివాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సనత్ కుమార్ రెడ్డి, ఆడిటర్ రామ్మోహన్ రావు, వాసుగౌడ్, ధనంజయ రెడ్డి, నాసిన నాగులు, తాళ్లూరు శ్రీనివాసులు బాబు, సూర్య సుబ్రహ్మణ్యం, కృష్ణంరాజు, రవీందర్ రెడ్డి, పచ్చ శ్రీనివాస్ నాయుడు, బలరాం రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి పేదింటి మహిళలను తెలుగుదేశం పార్టీ ఆదుకుంటుంది

- మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల




**వెంకటగిరి, మార్చి 10(శ్రీచక్ర) :**

వెంకటగిరి పట్టణంలో టిడిపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇటువంటి అభివృద్ధి జరగలేదని అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రకరకాల మధ్యలో అమ్ముతూ ప్రజలు ప్రాణాలు తీసే విధంగా మద్యం ఉందని అన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే మద్యపాన నిషేధం అమలులో చేస్తానని చెప్పిన జగన్ ఇంతవరకు ఆ మాట నిలబెట్టుకోలేదని తెలిపారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడు మహిళలకు సరికొత్త సంక్షేమ పథకాలను పొందుపరిచారు. బిసిలకు 400 పెన్షన్ పెంచే విధంగా కొత్త నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కౌసల్యమ్మ మరియు టిడిపి మహిళలు జనసేన పార్టీ వీర మహిళలు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ ప్రచారాన్ని మొదలుపెట్టిన మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల



**వెంకటగిరి, మార్చి 10(శ్రీచక్ర) :**

వెంకటగిరి పట్టణం 12 వ వార్డు లో బాబు షూరిటీ భవిష్యత్తు షూరిటీ కార్యక్రమం టిడిపి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వార్డులో ప్రతి ఇంటికి తిరుగుతూ బాబు గ్యారెంటీ భవిష్యత్తు షూరిటీ మేనిఫెస్టో లో సంక్షేమ పథకాలను మహిళలకు వివరిస్తూ ప్రతి గడపకు వెళ్లి ప్రజలను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటూ సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బీరం రాజేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ రాజేశ్వరరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు గంగాధర్, మాజీ కౌన్సిలర్ విశ్వనాథ్ , మాజీ కౌన్సిలర్ చెంగరావు, జనసేన నాయకురాలు రాధమ్మ, టిడిపి నాయకుడు సుధాకర్, మరియు జనసేన టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి పేదింటి మహిళలను తెలుగుదేశం పార్టీ ఆదుకుంటుంది

- మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల




**వెంకటగిరి, మార్చి 10(శ్రీచక్ర) :**

వెంకటగిరి పట్టణంలో టిడిపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇటువంటి అభివృద్ధి జరగలేదని అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రకరకాల మధ్యలో అమ్ముతూ ప్రజలు ప్రాణాలు తీసే విధంగా మద్యం ఉందని అన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే మద్యపాన నిషేధం అమలులో చేస్తానని చెప్పిన జగన్ ఇంతవరకు ఆ మాట నిలబెట్టుకోలేదని తెలిపారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడు మహిళలకు సరికొత్త సంక్షేమ పథకాలను పొందుపరిచారు. బిసిలకు 4000 రూపాయలు పెన్షన్ పెంచే విధంగా కొత్త నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కౌసల్యమ్మ మరియు టిడిపి మహిళలు జనసేన పార్టీ వీర మహిళలు పాల్గొన్నారు.

# 2024లో మళ్లీ వైసీపీ పార్టీ అధికారంలోకి రాబోవడానికి కారణం

- ప్రజలకు అందించే సంక్షేమ పథకాలే....!
- కేశవరం సర్పంచ్ భర్త వైసీపీ సీనియర్ నాయకులు శ్రీరామ్ గురుస్వామి చిట్టేడు సొసైటీ మాజీ చైర్మన్ ఉలవకాయల ప్రసాద్ లు వెల్లడి

**కోట, మార్చి 10(శ్రీచక్ర) :**

త్వరలో రానున్న 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైసీపీ పార్టీ మళ్లీ అధికారంలోకి రాబోవడానికి కారణం సంక్షేమ పథకాలే ప్రధానమైనదని కేశవరం సర్పంచ్ భర్త వైసిపి సీనియర్ నాయకులు శ్రీరామ్ గురుస్వామి,చిట్టేడు సొసైటీ మాజీ చైర్మన్ ఉలవకాయల ప్రసాద్ లు వెల్లడించారు. ఈ సందర్భంగా కేశవరం సర్పంచి భర్త వైసీపీ సీనియర్ నాయకులు శ్రీరామ్ గురుస్వామి,చిట్టేడు సొసైటీ మాజీ చైర్మన్ ఉలవకాయల ప్రసాద్ లు మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో రకాలుగా కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని,టిడిపి,జనసేన బిజెపి,తదితర పార్టీలు ఏకమై పోటీలో ప్రదర్శించినా చివరికి అధికారంలోకి రాబోయేది వైసిపి పార్టీ అని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలకు ఏ రాష్ట్రంలో చేయనీవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల బాగోగులే తన లక్ష్యమంటూ ధైర్య సాహసాలతో ముందుకు పోతున్నారన్నారు. 2019 లో వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉన్న సమయంలో ఓ ప్రక్క రాజధాని సపరేట్ కావడం,విపత్కర పరిస్థితిలో ఎదుర్కొనడం,వెంటనే దానికి తోడు కరోనా సంభవించి అల్లకల్లోలుగా మార్పులు వచ్చినప్పటికీ జగన్మోహన్ రెడ్డి ఎలాంటి భయాందోళనకు గురికాకుండా సచివాలయ వ్యవస్థ,వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చి కరోనా సమయంలో ప్రజలకు చేదోడు వాదోడుగా మరెన్నో సేవలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కునని ముక్తకంఠంగా చెప్పారు. ఇలా ప్రజలకు ఒకటి కాదు రెండు కాదు మూడు కాదు మరెన్నో రకాలుగా సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందే విధంగా చేస్తూ ముందుకు పోతూ ఉంటే ప్రతిపక్ష,తదితర నాయకులు లేనిపోని విధంగా దుష్ప్రచారాలు చేయడం (ఒక ఎండ్రకాయ కలుగులోకి పోతూ ఉంటే మరొక ఎండ్రకాయ లోపలకు పోనీయకుండా వెనుక్కు లాగుతున్న సామెతలా...దారుణమని ఖండించారు. గతంలో ఒక కుటుంబానికి క్యాస్ట్ ఇన్కమ్ నేటివిటి తదితర ఏ రకమైన సర్టిఫికెట్లు కావాలన్నా కాళ్లు అరిగిపోయేలా... ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లేవారని.., మొదటగా వీఆర్వో పెడితే తర్వాత ఆర్ఐ తర్వాత ఎమ్మార్వో సంతకం చేసి ఈ ప్రక్రియ రెండు మూడు రోజులు లేదంటే వారం రోజులు సమయం పట్టేది.... కానీ ప్రస్తుతం వైసీపీ పరిపాలన విధానంలో రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయాల వ్యవస్థ ద్వారా సర్టిఫికెట్ కోసం అప్లై చేస్తే తక్షణమే వాళ్ళ ఇంటర్ ద్వారా మన ఇంటికి తీసుకువచ్చి ఇచ్చే బాధ్యత కల్పిస్తున్నారంటే భవిష్యత్తులో మర్చిపోలేని సంఘటనగా నిలిచిపోతుందని అన్నారు. మరొక విషయాన్ని గుర్తుకు తీసుకొస్తే రేషన్ బియ్యం కోసం క్యూలో నిల్చుని ఉదయం పోతే మధ్యాహ్నం వస్తామో లేదో తెలియని పరిస్థితుల్లో అప్పట్లో ఇంటికి బియ్యం తీసుకొచ్చేవాళ్లు. కానీ ప్రస్తుతం మన ఇంటి ముందుకే రేషన్ బియ్యం వస్తున్నాయంటే ఇక చెప్పలేని పరిస్థితి. ప్రజలకు ఇంతకంటే సౌకర్యాలు మరి ఏమి కావాలా... అని అన్నారు. ఇకపోతే ఆసుపత్రి అభివృద్ధి మరెంతగానో మారిందన్నారు. ఓ ప్రక్క 108, మరోప్రక్క 104 సేవలు ప్రజలకు ఎంతో తోడ్పాటును అందిస్తున్నదని గుర్తు చేశారు. విద్యార్థులు చిన్న వయస్సులోనే ఉన్నతమైన సామర్థ్యాన్ని అలవర్చుకోవాలని సదుద్దేశంతో విద్య వ్యవస్థను కనివిని ఎరిగిన రీతిలో నాడు నేడు క్రింద పాఠశాలల అభివృద్ధి దశను మార్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి దని కొనియాడారు. ఇలాంటి విషయాలను ప్రజలందరూ క్షుణ్ణంగా అవగాహన చేసుకుని 2024 ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం కావడానికి మీరందరూ కష్టపడి వైసీపీ పార్టీ బలోపేతనానికి కృషి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఉదాహరణ కు 2024 ఎన్నికల్లో మళ్లీ సీఎం కావడానికి సిద్ధం కార్యక్రమానికి ఎవరీ బలవంతం లేకుండా వ్యక్తిగతంగా లక్షలాదిమంది ప్రజలు పాల్గొనడమే నిదర్శనం అని చెప్పడంలో ఆశ్చర్యం లేదని అంటున్నారు.





# మునగాకు ఆరోగ్య ప్రయోజనాలు..





మునక్కాయలు అంటే దక్షిణాది తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. సాధారణంగా మునగ అనగానే మనకు గుర్తుకు వచ్చేది మునక్కాయలు. వీటిని అందరూ ఇష్టంగా లాంగించేస్తారు. మునక్కాయలు కాకుండా ఆకుల్లోనూ అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పలు పరిశోధనల్లో వెల్లడయ్యింది. మనగాకులో ఎ, సి విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. మునగాకులో అనేక విటమిన్లు, మినరల్స్ ఉన్నాయి. అలాగే కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ కూడా మునగాకులో పుష్కలంగా ఉంటాయి. అసలు 4, 5 వేల ఏళ్ల నుంచే మన పూర్వీకులు మునగాకును మెడిసన్ తయారీలో వినియోగిస్తున్నారంటే ఆ ఆకు గొప్పతనం ఇట్టే అర్థమవుతుంది. ఆయుర్వేదంలో 300లకు పైగా వ్యాధులను నయం చేయడానికి ఈ మునగాకును ఉపయోగిస్తారు. ఆరోగ్యంతోపాటు అధిక బరువును తగ్గించి, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వును కరిగించడంలో పోషకాలు లభించే ఆహార పదార్థాల్లో మునగాకులు ముందు స్థానంలో ఉంటాయి. మునగ ఆకు బెల్లీ ఫ్యాట్ ను తగ్గించడమే కాదు, రక్తంలోని అధిక చక్కెరలను నియంత్రించి శరీర భాగాల్లో పేరుకుపోయిన కొవ్వును బయటకు పంపుతుంది. పెద్ద పేగులను కూడా శుభ్రం చేసి శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచి జీవక్రియలను ఉత్తేజితం చేస్తుంది. మునగ ఆకులో వుండే పోషకాలు, యాంటీ ఆక్సీడెంట్లు శరీరంలోని వాపును తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. రక్తంలో చక్కర, కొవ్వులను నియంత్రించి గుండె పనితీరు మెరుగుపరుస్తుంది. కాలేయం, మెదడు ఆరోగ్యానికి మునగాకులో విటమిన్ - సి ఏడు రేట్లు కంటే 15 రేట్లు ఎక్కువగా ఈ ఆకులో ఉంటాయి. ప్రోటీన్లు, విటమిన్ - ఎ, కాల్షియం కూడా మునగాకుల్లో విరివిగా లభిస్తాయి. రక్తపోటును నియంత్రించి, ఆస్టియోపోరోసిస్, ఆర్థరైటీస్ లాంటి వ్యాధులకు ఔషధంగా పనిచేస్తుంది. అంతే కాదు చర్మంలోని మృత కణాలను తొలగించి మృదువుగా చేస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. హార్మోన్ల సమతౌల్యతను కాపాడి, కండరాల వాపు తగ్గించి, మంచి కొవ్వును అందిస్తుంది. అలెర్జీ, ఆస్తమా, శ్వాసకోశ వ్యాధుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కాన్సర్ కణాలతో పోరాడీ ముఖ్యంగా గర్భాశయ ముఖద్వార, అండాశయ కాన్సర్లను నిరోధిస్తుంది. మెదడును కూడా చురుకుగా ఉంచుతుంది. శరీరంలో నీటి సాంద్రతను సమతాస్థితిలో ఉంచుతుంది. ఇందులో వుండే కాల్షియంతో ఎముకలు బలంగా తయారవుతాయి. బాలింతలు తీసుకుంటే తల్లిపాలు పిల్లలకు పుష్కలంగా అందుతాయి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**